# ఎన్నికలలో / ఓల్గా

కాలేజీకి రాగానే అందిన కవర్లు చూసుకుని లెక్చరర్లందరూ హడావుడి పడిపోయారు. మగవాళ్ళు కంగారు పడకుండా ఎవరికేఊరో కనుక్కుని ఆ ఊళ్ళో దొరికే సౌకర్యాల గురించీ తమ పాత అనుభవాల గురించీ మాట్లాడుకుంటున్నారు. ఆడవాళ్ళు కంగారు పడుతున్నారు.

"మన పేర్లు పంపించవద్దని ప్రిన్సిపాల్‌తో చెప్పాంగా" అంది ఉమ.

"అదే తప్పు - మనం చెప్పాం గనుక తప్పకుండా పంపారు. లేనిపోనిది గుర్తు చేశాం" అంది సుగుణ.

"సరే-ఆయన కచ్చికొద్దీ పంపాడే అనుకో. ఆ ...లూకా ఆఫీసు వాళ్ళకేలా బుద్ధిలేదు? పోయిన ...క్షన్లకే మగాళ్ళందరూ రిజర్వులో కూచుని మనం ...రి చెప్పుతుంటే సరదాగా చూశారు గదా. మనల్ని ...లా రిజర్వులోనన్నా పెట్టగూడదూ?" కమల కోపం ...పుకోలేక పోయింది.

"ఎందుకు పెడతారండీ ఈ ఆడాళ్ళు లెక్చరర్లయు ...ంగ లెక్చరర్లతోపాటు సంపాదిస్తారా అని వాళ్ళ ఏడుపు. ...వల్ని లారీ లెక్కిస్తేగాని వాళ్ళ కచ్చి తీరదు" సుగుణ

"డ్యూటీ వేసిన తర్వాత వెయ్యక తప్పదు. ఇట్లా ...శాంతి పెంచుకోవడంకంటే అదేదో చేసెయ్యడం ...ంచిది" అన్నది ప్రసన్న.

"వెయ్యక వస్తామా? క్రింద రాశారుగా డ్యూటీ ...య్యకపోతే ప్రాసిక్యూట్ చేస్తామని" ఉమ విరసన ...కటించింది.

"ఈ ఎలెక్షను క్లాసు మాడండి ఆదివారం ...ట్టారు. వర్కింగ్‌డేలో పెడితే ఆన్ డ్యూటీతో ఈ ...లేజీ పని తప్పేది. అది తప్పలేదు సరిగదా ...దివారమన్నా విశ్రాంతి లేకుండా పోయింది"

"ఎలక్షన్ క్లాసులో ఏం చెబుతారండీ" అప్పటిదాకా ...ందరి మాటలూ బుద్ధిగా వింటున్న విమల అడిగింది.

"ఏమీ చెప్పరు. మనకేమన్నా ఎలెక్షన్ గురించి ...లిసిందుంటే అది కాస్తా మాపేసి బుఱ్ఱంతా ...యోమయం చేసేస్తారు. ఎలక్షన్ క్లాసు కెళ్ళేది ...బ్బుకోసమే. వాళ్ళు చెప్పేది విన్నామా బి.పి. పెరిగి ...టెన్షన్ ఎక్కువై డ్యూటీ అంతా అస్తవ్యస్తం చేసేస్తాం. ...రిదే మొదటి సారి కాబోలు. అసలు వినకండి" ...ంగారావు సలహా ఇచ్చాడు.

"వినకపోతే ఏం చెయ్యాలో ఎలా తెలుస్తుంది?"

"తెలియకపోతేనే వెయ్యడం తేలిక. వాళ్ళు ...ప్పేవన్నీ బుఱ్ర కెక్కించుకుంటే లేనిపోని గొడవలు. రేపు క్లాసు కొస్తే మీకే తెలుస్తుంది" బెల్ అవడంతో అందరూ క్లాసులకు బయల్దేరారు.

***    ***

జూనియర్ కాలేజీ ఆవరణంతా ఎలక్షన్ డ్యూటీ పాఠాలు వినడానికి వచ్చిన లెక్చరర్లతో నిండిపోయింది. ఓ గదిలో వందమంది కూర్చున్నారు. తాసిల్దారు పెదవులు కదిలించడం వల్ల అతను మాట్లాడుతున్నట్టు తెలుస్తోంది తప్ప అతనేం చెబుతున్నాడో ఎవరికీ వినపడడం లేదు.

"ఇదేం క్లాసు?" ఎవరో అంటున్నారు.

"తాసిల్దారుని పాఠం చెప్పమంటే యింకెలా వుంటుం ది? మనలో అనుభవం వున్నవారిని చెప్పమన గూడదా?"

"మనం చెబితే తాసిల్దారుకి డబ్బులు రావు" సుగుణ నవ్వింది. అంతలో బాలెట్ బాక్సులు వచ్చాయి క్లాసులోకి.

"అదుగో బాక్సు - దాన్ని ఎలా తియ్యాలంటే" అంటూ బాక్సు దగ్గరకు వెళ్ళి దానిని తెరిచి చూపించి "పేపర్ సీల్ వేసి బాక్సు ముయ్యటమే ఈ డ్యూటీ అంతటిలోకీ నాకు కష్టమనిపిస్తుంది" అంది ఉమ.

"పేపర్ సీలేమిటి?" విమల అమాయకంగా అడిగింది.

"సరే -నీకు మొదట్నించీ చెప్పాలి గాబోలు. ఆ పుస్తకంలో అన్నీ వుంటాయి చదువుకో - తెలుస్తుంది" విసుక్కుంది ఉమ.

క్లాసయిపోయింది. డబ్బుంకోసం అందరూ మూగారు. పాఠాలు విన్నందుకు డబ్బులిచ్చే ఏకైక క్లాసిదే. విమలకేమీ తెలియలేదు. రేపు ఆ డ్యూటీ కెళ్ళి యేం చెయ్యాలి. ఆ బాక్సు యెలా ముయ్యాలో ఎలా తియ్యాలో-పేపర్ సీలేమిటో అంతా అయోమయం. రాత్రంతా ఆ పుస్తకం చదివేసరికి తెగ భయం పట్టు కుంది. బాలెట్ పేపర్ అకౌంట్, ప్రిసైడింగు ఆఫీసరు డైరీ వీటిలో ఏదన్నా పొరపాటు చేస్తానేమోనని దడపట్టు కుంది. పేపర్ సీలూ, పోలింగ్ ఏజెంట్లూ కలలోకి వచ్చారు. మొత్తం నంబర్లు కవర్లు. ఛాలెంజి ఓట్లూ, టెండరు ఓట్లూ వస్తే?— రాకూడదు భగవంతుడా అనుకుంది. గుడ్డివాళ్ళు ఓటెయ్యడానికి వచ్చారా వచ్చావే. వాళ్ళచేత ఎన్నిఫారాలు పూర్తి చేయించాలో-తనెన్ని రాయాలో తప్పు వయసు చెప్పేవాళ్ళు ఎలాగూ వుంటారు.

వాళ్ళచేత డిక్లరేషన్లు తీసుకోవాలంటే చచ్చేపని. ఆ బూత్‌లో 1000 ఓట్లుంటే 480 నిమిషాల్లో కనీసం ఆరు వందల ఓట్లు వేయించాలి. ఒక గుడ్డి అతని ఓటుకి ఐదు నిమిషాలు పడుతుంది. ఛాలెంజి ఓటుకి ఎంత టైమ్ పడుతుందో. ఆ కేసులు పది వున్నాయంటే చచ్చామే.

**    **    **    **

రెండో ఎలక్షన్ క్లాస్‌కి ఆర్.డి.ఓ. వచ్చాడు.

"మీరు పొద్దున ఎనిమిది గంటలకంతా వచ్చి మెటీరియల్ తీసుకొని పదకొండు గంటలకు వెళ్ళి భోజనం చేసి 12 గంటలకు లారీలెక్కాలి. మీ డ్యూటీ ఏ బిల్డింగ్‌లోనో ఆ బిల్డింగు దాటి కదల కూడదు. ఆ ఊళ్లో ఎవరింటికీ వెళ్ళగూడదు. ఎవరింటా భోజనం చెయ్యకూడదు."

"మీరు పంపుతారండీ" ఎవరో అడిగారు.

"అబ్బే- మాకు సాధ్యం కాదు."

"మరి ఆ రాత్రి మర్నాడూ మేం పస్తుండాలా?"

"బ్రెడ్డూ, పళ్ళూ తీసికెళ్ళొచ్చు" ఆర్.డి.ఓ.

"స్పృహ తప్పి పడొచ్చు" అందరూ నవ్వారు.

"ఎందుకీ ప్రశ్నలు. మనం ఊళ్లో ప్రెసిడెంటు ఇంటికో మునసబు ఇంటికో వెళతాం. తింటాం. అది జరిగేదే- ఈయనేదో నీతులు చెబుతాడు. వింటే విను లేకపోతే లేచి అవతలికెళ్ళు. డిస్కషన్ పెంచి అందరి కోపానికీ గురికాకు" అనుభవజ్ఞుడొకాయన సలహా ఇచ్చాడు.

"మీరు ఎలక్షన్ డ్యూటీ చేసే గదిలో ఏ నాయకుల

జంపన పెద్దిరాజు
స్మారక కథల పోటీలో
కన్సొలేషన్ బహుమతి
రు.116/- గెలుపొందిన రచన.

ఫోటోలూ వుంచకండి. మీరు మీ డ్యూటీ చాలా నిజాయితీతో వెయ్యాలి. మన ప్రజాస్వామ్యానికి ఈ ఎన్నికలే ఆధారం.'' ఉపన్యాసం మొదలయింది. అందరూ గోలగోలగా మాట్లాడుకుంటున్నారు. క్లాసయి పోయింది. డబ్బు తీసుకు బైట పడ్డారు.

ఉదయం ఎనిమిది గంటలకు హడావుడిగా తాలూకా ఆఫీసు పక్కనున్న స్కూలుకి చేరుకుంది విమల. ఆవరణ నిండా లారీలు. గదుల ముందు పోలింగు స్టేషన్ నంబర్లు రాసిన బోర్డులు వేలాడుతున్నాయి. తన పోలింగ్ స్టేషన్ నంబర్ వెతుక్కుని ఆ గదిలోకి వెళ్ళింది. అక్కడ రూట్ ఆఫీసరూ, అసిస్టెంటూ పది బస్తాలు పెట్టుకుని కూచుని వున్నారు. ఇంకా ఎవరూ రాలేదు. విమల కనపడగానే రండి రండి రండని ఆహ్వానించి ఓ బస్తా ఆమెకప్పగించారు. విమల ఆ బస్తా చూసి కంగారు పడింది.

''ఇదేంటండి. ఏం వెయ్యాలి దీన్ని?'' అంది అయోమయంగా.

బస్తా బరువుగానే వున్నట్టుంది.

''దీన్లో మీకు కావాల్సిన మెటీరియల్ అంతా వుంది. ఇదిగో ఈ పేపర్లో రాసివున్న వస్తువులన్నీ ఆ బస్తాలో



రైలు ప్రయాణంలో ఎవరైనా వదిలేసిన పెట్టె మీకు దొరికితే!?
పెట్టెలో ఏముందో అని మీకు ఆసక్తి కలగడం సహజం!
అయితే అందులో ఏమైనా వుండవచ్చు-విలువైన నగలు - ఖరీదైన బట్టలు -
భీభత్సాన్ని సృష్టించే బాంబులు - ఇంకా ఏమైనా వుండొచ్చు... "
ఈ పాయింట్ మీద పిన్ పాయింట్ చేసి
ఆనందాశ్చర్యాలలో మిమ్మల్ని ముంచెత్తే నవల

'ఉత్సాహ సీరియల్'గా
ఆంధ్రుల చమత్కార రచయిత్రి
శ్రీమతి కురుమద్దాలి విజయలక్ష్మి సమర్పిస్తున్న
'పెట్టె తీసి చూడు!'

అతి త్వరలో ప్రారంభం!!
చదవండి వారం వారం!
ఈ సీరియల్ ఓ లింక్ ఎక్స్‌ప్రెస్!
ఒక వారం మిస్సయినా లింకు తెగిపోతుంది!!

వుంటాయి. బస్తా విప్పి అన్నీ వున్నాయో లేదో చూసుకోండి. ఏదన్నా లేకపోతే ఇక్కడే తీసుకోవచ్చు. మళ్ళీ మీ స్టేషన్‌కి వెళ్ళాక ఇవి దొరకవు. ఒకోసారి దీనివల్ల ఎలక్షన్ ఆగిపోయి గొడవ గొడవ అవుతుంది. చాలా జాగ్రత్తగా చూడాలి'' అంటూ విమల దడనింకాస్త పెంచారు. అందులో ఏ మహత్తర వస్తువులుంటాయో నన్నట్టు భయంగా భక్తిగా బస్తా విప్పింది విమల. అందులో కవర్ల కట్టా, కాగితాలూ, గుండు సూదులూ, దారాలు, స్టాంపు పాడ్‌లూ, కొవ్వొత్తులూ, లక్కా, పెన్నూ, పెన్సిలూ- ఇవి చూసేసరికి కాస్త నిరుత్సాహం వచ్చింది. అన్నీ లెక్క చూసుకుంది. ఇంతలో ఆమెకు అసిస్టెంటుగా పనిచేసే టీచరు వచ్చాడు. ఆయన ఇంతకు ముందు ఐదుసార్లు ఈ డ్యూటీ చేశాడట. ''మీకేం ఫరవాలేదు. అంతా నే చూసుకుంటాగా' అంటే విమలకు కాస్త బరువు తగ్గింది.

''నాకు ఆ బాలెట్ బాక్సు ఎలా ముయ్యాలో ఎలా తెరవాలో తెలియదండీ'' అంది దీనంగా.

''అదంతా నే చూస్తాగా. మీరా కవర్లూ, కాగితాలూ, సంతకాలూ చూసుకోండి'' అన్నాడాయన ధీమాగా.

ఆ కవర్లను చూస్తే కూడా విమలకు దడగా వుంది. 'ఎందుకిన్ని కవర్లూ' అని చికాకు పడింది. ఇంతలో పేపర్ సీళ్ళు తెచ్చి ఇచ్చారు. అవి చూశాక విమల భయం పెరిగింది.

''బాక్సుకున్న రంధ్రాన్ని ఈ సున్నితమైన గ్రాఫ్ కాగితంతో ముయ్యాలి. అది చిరగ కూడదు. చిరిగిందో మీ పని ఖాళీ. బాక్సు మీద పేపరు సీలు చిరిగిందో మీకు జైలు శిక్ష తప్పదు'' అని ఆర్.డి.ఓ. చెప్పిన మాటలు గుర్తొచ్చి ఆ పేపర్ సీల్సు వున్న కవరుని భద్రంగా హేండ్ బ్యాగ్‌లో దాచింది. బాలెట్ పేపర్లు వెయ్యీ లెక్కపెట్టి బస్తాలో పడేసి బస్తా కట్టేశారు. ఆ టీచర్ భోజనానికి వెళితే విమల ఆ బస్తా వంకే చూస్తూ మధ్య మధ్యలో హేండ్ బ్యాంగ్‌వంక చూసుకుంటూ కూచుంది.

విమలకు ముప్పై ఏళ్ళున్నాయి గానీ ఇంతవరకూ ఓటెయ్యలేదు. ఇంట్లో వాళ్ళూ, స్నేహితులూ 'ఓటెయ్యవేం' అంటే 'నా ఓటు వేయించుకునే అర్హత ఇదిగో ఈ పోటీ చేసేవాళ్ళకు లేదులే' అని హాస్యంగా అనేది. విమలకు రాజకీయాలంతగా తెలియవు. ప్రజా స్వామ్యం మీద చాలా నమ్మకం వుంది. మంచి మనుషులు ఎన్నికల్లో పోటీ చెయ్యడం లేదనీ, పోటీ చేస్తే జనం గెలిపిస్తారనీ - అప్పుడు మంచి ప్రభుత్వం ఏర్పడి సమస్యలన్నీ పరిష్కారమవుతాయనీ ఆమె నమ్మకం.

లారీలు సిద్ధంగా వున్నాయి. విమల ఎక్కాల్సిన లారీలో విమల తప్ప అందరూ మగాళ్ళే. విమలని కాబిన్‌లో కూచోమని మర్యాద చేశారు. కాబిన్‌లో డ్రైవరూ, విమలా, రూట్ ఆఫీసరూ కూర్చున్నారు. ఆ రూట్ ఆఫీసర్ కేసి యాదృచ్ఛికంగా చూసిన విమల బిత్తరపోయింది. అతను విమలని అసభ్యంగా చూస్తున్నాడు. విమల కంగారుపడి పమిట సరిగ్గా వుందా లేదా అని చూసుకుంది. బాగానే వుంది. అయినా దాన్ని భుజాల మీదుగా తీసి మెడకూడా కనపడకుండా కప్పుకుని కూచుంది. రూట్ ఆఫీసర్ చూపులు మాత్రం మారలా. ఆవిడ తన చూపు గమనించిందనే తేడా కూడా రాలా. విమల ఒళ్ళంతా కంపరం ఎత్తుతోంది. వాడి ముందునుంచి అదృశ్యం అవాలనిపిస్తోంది. ఆ దరిద్రుడు తనను ఒక ఆడ దానిగా, సెక్సు సింబల్‌గా చూస్తున్నాడు అనే ఆలోచనతో కోపం, బాధా కలగలిపి ముఖం ఎర్రగా కందింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కాలేజీలో ఆ మధ్య జరిగిన చర్చ గుర్తొచ్చింది. ఒక లెక్చరర్ అన్నాడు.

''మీకేం తక్కువ. అన్ని అవకాశాలూ వున్నాయి. అస్తమానం 'మేం ఆడవాళ్ళం ఆడవాళ్ళం' అని జ్ఞాపకం పెట్టుకుని మిమ్మల్ని మీరు కించపర్చుకుని మగాళ్ళని ద్వేషించడం మొదలెడతారు. నన్నడిగితే అసలివాళా, రేపూ ఇళ్ళల్లో ఆడవాళ్ళదే పెత్తనం. బైట కూడా మీరే మిమ్మల్ని తక్కువచేసి చూసుకుని ఆ నేరం మా మీద వేస్తారు. 'ఓ మాకా సమస్యలూ, ఈ సమస్యలూ' అని గోల చేస్తారు.''

ఆయన యిప్పుడీ పరిస్థితి చూస్తే ఏమంటాడు. ఎదురుగా వున్న ఈ మగ పశువు నన్నొక మనిషిగా కాక పశువుగా చూస్తున్నాడు. వాడికి నా సెక్స్ తప్ప నేనో మనిషిననే స్పృహ లేదు. వాడి చూపులకు నేనవ మాన పడకుండా ఎలా వుండను? బైటికొచ్చిన ఆడ వాళ్ళకు యిదొక సమస్య అని అరవకుండా ఎలా వుండగలను? వాడెట్లా జూస్తే నాకేం అని ధీమాగా వుంటే ఈ సమస్య పోతుందా?'' విమల ఆలోచన్లు ఆ ఆఫీసరొచ్చి మీద పడడంతో ఆగిపోయాయి. వెకిలిగా నవ్వుతూ ''ఈ దారంతా ఎగుడు దిగుళ్ళు. నడుములు పోతున్నాయి'' అంటున్నాడు. ఇంతలో లారీ ఆగింది. విమల దిగాల్సిన పోలింగ్ స్టేషన్. అదొక ఎలిమెంటరీ స్కూలు. రేకు షెడ్లు. ఆ పరిసరాలన్నీ చాలా మురిగ్గా వున్నాయి. రెండు గదుల్లో రెండు పోలింగు స్టేషన్లు. ఒకటి ఆడవాళ్ళకి. ఒకటి మగవాళ్ళకీ, విమల ఆడవాళ్ళ బూత్‌కి ప్రిసైడింగ్ ఆఫీసరు. ఇంకో యిద్దరు టీచర్లు అసిస్టెంట్లుగా వచ్చారు. వాళ్ళూ అదివరకు అనుభవం వున్న వాళ్ళే నట. రాగానే బాలెట్ పేపర్లు తీసుకుని వెనకపక్క స్టాంపు వెయ్యడం మొదలుపెట్టారు. ఒక ఐదొందల బాలెట్ పేపర్లమీద విమలని సంతకాలు చేసెయ్య మన్నారు.

''ఇవాళ వెయ్యకూడదేమో'' అంది విమల, వాళ్ళు నవ్వారు. ''రూల్సన్నీ పాటిస్తే ఈ డ్యూటీ చెయ్యలేమండి. రేప్పొద్దున చాలా హడావుడి. ఇప్పు డెవరూ రారు. ఏం ఫరవాలేదు. సంతకాలు పెట్టె

య్యండి'' అన్నారు.

ఐదొందల సంతకాలు పెట్టేసరికి విమలకు తన పేరంటే ఎక్కడలేని విరక్తిపుట్టుకొచ్చింది.

''వెయ్యిమందీ ఓట్లెయ్యగలరేమో కదండీ'' అంది తన లాంటి వాళ్ళుంటారని ఆశపడుతూ.

''అబ్బే — ఐదొందలు పడితే గొప్ప'' అని వాళ్ళనేసరికి విమలకు ప్రాణం లేచొచ్చినట్లయింది. ఈ ఐదొందల సంతకాలతో పనైపోతే బాగుండునను కుంది. ఆ కవర్లలో ఏ పేపర్లు పెట్టాలో చూసి — ఆ పేపర్లమీద సంతకాలు చేసి ఆ కవర్లలో పెట్టి అతికించేద్దాం తియ్యండి పేపర్లు'' అన్నాడు అసిస్టెంటు

''ఇప్పుడా?'' అంటూ అదిరిపడింది విమల.

''మరి — రేపు ఆ పనెక్కడ కుదురుతుంది. ఇదిగో యిది గుడ్డివాళ్ళొస్తే తీసుకోవాల్సిన డిక్లరేషన్ ఫారాలు. నిల్ అని రాసి సంతకం పెట్టి అందులో పెట్టండి. అంటించేస్తాను.''

''గుడ్డి వాళ్ళెవరూ ఈ బూత్‌లో లేరా? మీకు తెలుసా?'' ఆశ్చర్యంగా అడిగింది విమల.

''భలేవాళ్ళే. గుడ్డివాళ్ళు వస్తే వస్తారు. వాళ్ళని తెచ్చిన వాళ్ళో, మీరో ఆ ఓటు వేస్తారు. అవన్నీ రాస్తూ కూచుంటే ఎలక్షన్ జరగదు. వంద ఓట్లు కూడా పోల్ చేయించలేం. ఇంతకూ మనమివన్నీ జాగ్రత్తగా చేసినా ఎవరూ పట్టించుకోరు. బాలెట్ పేపరు ఎకౌంటొకటే ముఖ్యం — అది తప్ప మిగిలి వవన్నీ అవతల పారేస్తారు. మీరేం భయపడకుండా నేను చెప్పినట్లు చెయ్యండి'' అని ఆయన విసుక్కున్నాడు.

గంటలో పాతిక కవర్లు సంతకాలై సిద్ధమై పోయాయి. విమలకు మతిపోయింది. ఇంత మాత్రానికి ఈ తంతులన్నీ ఎందుకు? ఉన్నప్పుడు వాటిని అసలు పాటించారా లేదా అని చూడకపోతే ఎట్లా? ఈ ఛాలెంజ్ ఓట్లూ, టెండర్ ఓట్లూ వీటి గురించి తను పడ్డ టెన్షన్ ఎంత అనవసరమైంది? అనుకొంది.

ఆ రాత్రి ప్రెసిడెంటుగారింట్లో భోజనం. విమల వాళ్ళింట్లోనే పడుకుంది. ఆ స్కూల్లో పడుకోవా లన్న ఆలోచనే భయంగా అనిపించింది. భరించలేని వాసనా, పక్కనంతా తుప్పలు. ఏ పామో వస్తే — పైగా అన్నీ సక్రమంగా జరిగితే ఎంత కష్టమైనా పడొచ్చు. ఈ తతంతంతా చాలా వంచనతో, హిపోక్రసీతో నిండి వుంది. దానికి తానంత కష్టపడాల్సిన అవసరం లేదని పించింది విమలకు. ఆ యింట్లోనైనా నిద్ర పట్టలేదు. హాండ్ బ్యాగ్‌లో పేపరు సీలు భద్రంగా వుందో లేదో నని దిగులు. బ్యాగు భద్రంగా వాళ్ళ బీరువాలో పెట్టించింది. కానీ హఠాత్తుగా దొంగలొచ్చి బీరువాలో వస్తువులన్నీ ఎత్తుకుపోతే — పేపర్ సీలు లేక ఎలక్షన్ ఆగిపోతే — తర్వాత ఏం జరుగుతుందో ఇలా లేనిపోని ఆలోచనలతో దడ పెంచుకుంటూ తగ్గించు కుంటూ నిద్రనూ రాత్రినీ నెట్టేసింది.

** ** ** **

తెల్లారి ఏడు గంటలకు ఎలిమెంటరీ స్కూల్‌కి

# వచ్చేసిందోయ్ వేసవి కాలం!

ఎండాకాలం వచ్చేసింది. కుతకుతా లాడే వాతావరణంలో, చెమటలు క్రక్కుతూన్న దేహంలోని నీరంతా బయటకు పోతూన్న దుర్భర స్థితి! ఆ నిమిషంలో సేద తీర్చే కమ్మని శీతల పానీయం — అదీ ఇంట్లో మీరు స్వయంగా చేసుకున్నది — ఒక గ్లాసు తీసుకుంటే ఎలా వుంటుందో — ఇదిగో ప్రయత్నించి చూడండి! ఎండలు ముదిరాక ఎక్కువ సమయం వంట గదిలో గడపడం కష్టమే! పైగా ఈ నెలంతా ద్రాక్ష, కమలా, ఉసిరి, మామిడి, (నేరేడు మినహాయించి) వంటి పళ్ళు విస్తారంగా దొరుకుతాయి గనుక యిక్కడ చెప్తూన్న నిలవ వుండే రసాలు, చేసి అట్టే పెట్టుకో వచ్చు.

## కమలా — ఆరంజి స్క్వాష్

(వంద కమలాలు)

కమలాల రసం — 1 లీటరు; చక్కెర — 1.7 కిలో గ్రాములు; నీరు — 1.3 లీటర్లు; నిమ్మ ఉప్పు — 35 గ్రాములు; ఆరంజ్ రెడ్ కలర్ — 1/4 టీ స్పూన్; స్వీట్ ఆరంజ్ ఎసెన్స్ — 4 టీ స్పూన్లు; పొటాషియం మెటా బై సల్ఫేట్ — 1/2 టీ స్పూన్.

తాజా కమలాలు పిండి నలకలు, తుక్కు లేకుండా శుభ్రం చేసి పెట్టుకోండి. పంచదారలో నీరు పోసి పొయ్యి మీద పెట్టి బాగా ఉడుకు పట్టే నప్పుడు నిమ్మ ఉప్పు కలిపి దించి వడకట్టాలి చల్లారాక యిందులో కమలారసం కలిపి కలరు, ఎసెన్సు, పొటాషియం మెటాబై సల్ఫేట్ జోడించి బాగా కలపండి. శుభ్రమైన సీసాల్లో పోసి మూత బిగించండి.

## గ్రేప్ స్క్వాష్

(5కిలోల పళ్ళు)

ద్రాక్ష రసం 1 లీటరు; 2 కిలోల చక్కెర; లీటరు నీళ్ళు; 35 గ్రాముల నిమ్మ ఉప్పు; టోనో ఎస్ 4 టీ స్పూన్లు; సోడియం బెంజాయిడ్ ముప్పావు వంతూ టీ స్పూను.

ద్రాక్ష పళ్ళు కడిగి రెండు నిమిషాలు సన్నని సెగ మీద పుడికించి దించి, రసం తీసి వడకట్టి వుంచండి. ఆరంజ్ స్క్వాష్‌లో చెప్పినట్టు పంచదార పానకం తయారు చేసి నిమ్మవుప్పు కలిపి వడకట్టండి. చల్లారాక ద్రాక్ష రసం జోడించండి. ఇక టోనోఎస్, సోడియం బెంజాయిడ్ వేసి బాగా కలిపి శుభ్రంగా, పొడిగా వున్న సీసాల్లో నింపుకోవడమే!

## ఉసిరికాయల స్క్వాష్

ఉసిరికాయల రసం 1 లీటరు; పంచదార 1.5 కిలో గ్రాములు; 1 లీటరు నీరు; 25 గ్రాములు నిమ్మ ఉప్పు; పొటాషియం మెటా బై సల్ఫేట్ అర చెంచా.

పెద్ద ఉసిరి కాయలు (సుమారు వంద కావాలి) రోట్లో వేసి దంచితే రసం వస్తుంది. అది వడకట్టుకొని ఒక పక్కన వుంచండి. పంచదార పానకం వుడుకు తుండగా తీసి నిమ్మ ఉప్పు కలిపి బాగా చల్లారనివ్వండి. తర్వాత ఉసిరి రసం కలిపి ప్రిజర్వేటివ్ జోడించండి. అన్ని రసాల్లోకీ ఈ ఉసిరి రసం దేహానికి ఎక్కువ ఉపకారం చేస్తుందని వేరే చెప్పాలా!

## మామిడి పళ్ళతో స్క్వాష్

(50 పళ్ళు)

లీటరు మామిడి రసం; 1.6 కిలో గ్రాముల పంచదార; 1.5 లీటరు నీరు; నిమ్మఉప్పు 35 గ్రాములు; పొటాషియం మెటాబై సల్ఫేట్ అర చెంచా.

ముందు పంచదార పానకం తయారు చేసి నిమ్మఉప్పు జోడించి చల్లార్చండి. మామిడి రసం ఈ పానకానికి కలిపి, పొటాషియం మెటా బై సల్ఫేట్ అరచెంచాడు జోడించి బాగా కలపండి.

## పైనాపిల్ స్క్వాష్

(అరడజను పళ్ళు)

ఒక లీటరు అనాస రసం; 1.700 గ్రాముల పంచదార; 3 లీటర్ల నీరు; 35 గ్రాముల నిమ్మ ఉప్పు; లెమన్ ఎల్లో లేక పైనాపిల్ కలర్ — 1/4 చెంచా (చిన్నది); పైనాపిల్ ఎసెన్సు 4 చిన్న చెంచాలు; పొటాషియం మెటా బై సల్ఫేట్ ముప్పావు చెంచా.

పంచదార పానకంలో నిమ్మ ఉప్పు వేసి బాగా చల్లార్చి అనాసరసం కలపండి. ఇప్పుడు వడకట్టండి. కలర్, ఎసెన్స్, పొటాషియం మెటా బై సల్ఫేట్ జోడించి బాగా కలపండి.

## లెమన్ స్క్వాష్

(వంద నిమ్మకాయలు);

1 లీటరు నిమ్మ రసం; 3 కిలోల చక్కెర; లీటరు నీరు; లెమన్ ఎల్లో కలరు పావు చెంచా; లెమన్ ఎసెన్స్ — 4 చెంచాలు; పొటాషియం మెటా బై సల్ఫేట్ 1/2 చెంచా.

చక్కెర, నీరు కలిపి పుడికించి దించి చల్లార్చండి. నిమ్మ రసం జోడించండి. ఆ తర్వాత కలరు, ఎసెన్స్, పొటాషియం మెటా బై సల్ఫేట్ వేసి బాగా కలపండి నిలవ వుండే నిమ్మరసం తయార్!

— డి.రాజశ్రీ, విజయవాడ

వెళ్ళేసరికి ఇద్దరు పోలింగ్ ఆఫీసర్లు, ఎ.పి.ఓ. అంతా సిద్ధంచేసి వుంచారు. పోటీ చేస్తున్న రెండు పార్టీల అభ్యర్థుల తరపునా ఇద్దరు పోలింగ్ ఏజెంట్లు వచ్చారు. బాక్సుమీద లేబులంటించి పేపరు సీలు వేసి దాని ముస్తాబు ముగించారు. అందరూ సిద్ధంగా కూచున్నారు. తొమ్మిది గంటలకు మొదటి ఓటరు ప్రత్యక్షమయింది. మగాళ్ళ బూత్‌లో ఎనిమిది నుంచే సందడి మొదలయింది. అరుపులూ, కేకలూ వినపడుతున్నాయి. పోలీసులు లాఠీలతో సిద్ధంగా వున్నారు.

ఆడవాళ్ళు పనులు ముగించుకునిగాని రారన్నారు. పది గంటలకు 50 ఓట్లు పోలయ్యాయి. ఏదో గోల వినిపిస్తే విమల బైటికొచ్చింది. మగాళ్ళ బూత్ దగ్గర గూండాలావున్న ఓ వ్యక్తి ఓటెయ్యడానికి వచ్చిన వాళ్ళను బెదిరించి చెప్తున్నాడు.

"మా గుర్తుమీద ముద్ర పడకపోయిందా మీ శవాలు లేస్తాయి. మేం అన్నిటికీ తెగించాం. మీరీ ఊళ్ళో బతకాలనుకుంటే ఒక్క ఓటు కూడా యింకోడికి పడగూడదు."

క్యూలో వాళ్ళు గొణుక్కుంటూ, భయంగా, కోపంగా, మౌనంగా, నవ్వుతూ రకరకాలుగా వున్నారు. పోలీసులు తమకిదంతా కనపడనట్టు యెటో చూస్తూ నించున్నారు. విమల తన గదిలోకి వచ్చి అసిస్టెంటుని పిలిచింది. "ఆగూండా అలా బెదిరిస్తుంటే పోలీసులు వాడినవతలకు తీసుకుపోరేం. ఇక్కడికొస్తే మనమేం చెయ్యాలి. ఆ గదిలో వాళ్ళేం మాట్లాడరేం" కంగారుగా చెమటలు తుడుచుకుంటూ అంది. అసిస్టెంటు నిశ్చింతగా నవ్వాడు. "అతనెవరో మీకు తెలియదు. చాలా ముఖ్యమైన మనిషి. రేపాయన పార్టీ గెలిస్తే ప్రభుత్వం ఆయన చెప్పినట్టే నడుస్తుంది. మనకెందుకు? పోలీసుల కెందుకు? పెట్టెలో ఓట్లు పడాలి. పడిన ఓట్లకూ, మిగిలిన ఓట్లకూ లెక్క కుదరాలి. అంతే మన పని. మీరు లేనిపోని గొడవలు తీసుకురాకండి. మీరు మాట్లాడకుండా బాలెట్ పేపర్లు ఇచ్చేయండి. మీరు గొడవ పెట్టుకుంటే జరిగేది ఆగదు సరికదా మీరు చాలా అపాయాల్లోకి వెళతారు."

విమల బుర్ర పనిచెయ్యటం మానేసింది. ఇవా ఎన్నికలు. ఎందుకీ నాటకం— ఈ ఖర్చు, ఈ హంగామా, ఈ రూల్సూ, ఈ శ్రమా, ఎందుకిదంతా.

జనం బలవంతాన ప్రాణాల కోసం ఓట్లేస్తున్నారు. వెయ్యని వాళ్ళ ఓట్లు ఎవడికి బలం, అధికారం వుంటే వాడేసుకుంటున్నాడు. ఎందుకీ తంతు? ఎవడు బలవంతుడో వాడు నేనే నియంతనంటే సరి పోదా? అప్పుడు జనానికి ఈ ముసుగులడ్డం వుండవు. నిజం గ్రహిస్తారు.


జనాన్ని మోసం చేసి పాలించటం తేలిక. అందుకే ఎన్నికలు. విమలకు పెద్దగా అరవాలనిపించింది. భోరున ఏడవాలనిపించింది. చెప్పలేని బాధతో గుండె పగిలి పోతోంది. తన కళ్ళెదుట జరిగే ఒక ఘోరాన్ని తాను చూస్తూ, వూరుకోవాలి. లేకపోతే తనకే అపాయం. ఏడుపు ఉబికి ఉబికి వస్తోంది.

విమల నీరసంగా కుర్చీలో కూలబడింది. పోలింగ్ చురుగ్గా వుంది. గూండా రెండు బూతుల మధ్యా తుపాకీ పట్టుకు నించున్నాడు. ఇన్‌స్పెక్టరు వచ్చి అతనికి షేక్ హాండిచ్చి నవ్వుతూ మాట్లాడుతున్నాడు. విమల ఇక ఆగలేకపోయింది.

"అతనలా తుపాకీ పట్టుకు బెదిరిస్తూ ఇక్కడ నుంచోవచ్చా? మీరతన్ని బైటికి పంపండి?"

ఇన్‌స్పెక్టరు తమాషాగా నవ్వాడు.

"అతనెవరనుకుంటున్నారు? అతనిక్కడ లేకపోతే జనం తలలు బద్దలుకొట్టుకుంటారు. ఇక్కడంతా ప్రశాంతంగా వుండాలంటే వీరి ప్రెజెన్స్ చాలా అవసరం. మీరేం ఆందోళన పడకండి. ఇక్కడ ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతాయి అంటూ హడా




చిలకలూరిపేట స్టేట్ బ్యాంకి వద్ద దోపిడీలు, దొంగతనాలు ఎక్కువయ్యాయి. దాంతో పోలీసులు రంగంలోకి దిగారు. వంతులవారీగా బ్యాంకి వద్ద డ్యూటీ ప్రారంభించారు.

సోమవారం ఉదయం పది గంటలకు బ్యాంకి దగ్గర డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ వెంకటాద్రికి పడింది. తొమ్మిది గంటలకల్లా పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యాడు. 'ఇంకో గ్గంట టయిముంది కదా!' అనుకుని పక్కనే వున్న ఒక కుంటి కుర్చీలో మేను జార్చాడు.

పాపం! వెంకటాద్రి పదిహేనేళ్ళ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నా అతనికి ప్రమోషన్ రాలేదు. ఆ.. ప్రమోషన్ రావడానికి వెంకటాద్రి ఉద్యోగంలో చేరాక ఒక్క చిన్న కేసైనా పట్టుకున్న పాపాన పోతేగా!

* * *

బ్యాంకి దగ్గర జనం కిటకిటలాడుతున్నారు. వెంకటాద్రి లాఠీ ఊపుకుంటూ అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు. ఇంతలో ఒక వ్యక్తి వెంకటాద్రి దగ్గరకు ఒక్క పరుగున వచ్చి "సార్! అదిగో అక్కడ కనిపిస్తున్న ఆ బుర్రమీసాల వ్యక్తి నా జేబు కత్తిరించబోయాడు. నేను జాగ్రత్తగా వుండబట్టి సరిపోయింది" అన్నాడు. ఆ వ్యక్తి తన మాటలు పూర్తిచేయకముందే వెంకటాద్రి పరుగులాంటి నడకతో వెళ్ళి "నువ్వు బ్యాంకికి ఏం పనిమీద

## పాపం వెంకటాద్రి!

వచ్చినట్టు?" అని బుర్రమీసాల వ్యక్తిని నిలదీశాడు. "బ్యాంకి కెందుకొస్తారయ్యా? డబ్బు వచ్చేదుంది తీసుకెళదామని వచ్చాను" కరుగ్గా అన్నాడా వ్యక్తి. "అయితే పాస్ బుక్ చూపించు" వెంకటాద్రి గద్దించాడు. వెంటనే బుర్రమీసాల వ్యక్తి తన జేబులో నుంచి పాస్ బుక్ తీసి వెంకటాద్రి చేతిలో పెట్టాడు విసురుగా. పాస్ బుక్ తెరచిచూస్తే ఓ ముసలాయన ఫోటో కనిపించింది. వెంకటాద్రి అనుమానంగా ప్రశ్నించాడు. "అది మా పెదనాయనది. ఆయనకు వీలు కుదరక నన్ను పంపించాడు" బదులు చెప్పాడా వ్యక్తి. ఇంతలో ఒక ముసలాయన గాబరాగా వెంకటాద్రి వద్దకు వచ్చి "నా పాస్ బుక్ ఎవరో కొట్టేశారు. అందులో వెయ్యి రూపాయిలుండాలని వాపోయాడు. ఆ పాస్ బుక్‌లోని ఫోటో ఆ ముసలాయనదే. వెంటనే వెంకటాద్రి ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఆ బుర్రమీసాల వ్యక్తికి బేడీ వేశాడు. వాడి జేబులు సోదా చేయగా వెయ్యి రూపాయిలు కూడా దొరికాయి. వెంకటాద్రి దొంగను స్టేషన్ కీడ్చుకెళ్ళాడు-ఈ దెబ్బతో తనకు ప్రమోషన్ ఖాయమని సంబరపడుతూ!

* * *

"వెంకటాద్రీ! పది దాటినా ఇంకా ఇక్కడే తగలడ్డావా?" గద్దించినట్టుగా అరిచాడు ఎస్.ఐ.గురుస్వామి కుర్చీలో తూగుతున్న వెంకటాద్రిని చూసి. ఆ అరుపుతో కుర్చీలో నుంచి ఉలిక్కిపడి లేచి, 'ఇదంతా కలేనా?' అని తెల్లబోయి, తనను తాను తిట్టుకుంటూ స్టేట్ బ్యాంకివైపు ఒక్క పరుగు తీశాడు పాపం వెంకటాద్రి!

—గొడవర్తి హరిప్రసాదరాజు

జుయ్...జుయ్...స్ స్...ఊ..య్.. రకరకాల వూళలు యీలలతో గాలి వేస్తోంది చెవులు చిల్లులు పడేలా. సరాసరి ఇంట్లోనే మళ్ళు తిరుగుతున్నాయా శబ్దాలు. ఇంతలో పెరట్లో బావి గిలక గిరగిరమని తిరిగింది ఎవరో నీళ్ళు చేదుతున్నట్టు . వీధి వరండా కప్పులో రాళ్ళు కదిలిస్తున్న శబ్దాలూ. మాంఛి నిద్రలో వున్న మందార వులిక్కిపడింది గుండెలు దడదడ మంటుంటే. నాలుక తడి ఆరిపోయింది. పైకి లేచేందుకు భయం. దుప్పటి నిండా కప్పేసుకుని వూపిరి బిగ పట్టి చెవులు రిక్కించింది భయంగా. కిటికీ ప్రక్కన ఎవరో మట్టి త్రవ్వుతున్న శబ్దం. తర్వాత గజ్జెలు కదిలిస్తూ నడుస్తూవున్న సవ్వడి. కాసేపటి తర్వాత హోరు గాలిలో కలిసిపోయింది. మందారకి శరీరమంతా చెమట పట్టేసింది. ఏడ్వాలనిపిస్తోంది కాని, ఏడుపు రావట్లే దామెకు. గుక్కెడు నీళ్ళు త్రాగేందుకు లేద్దామంటే ముసుగు తీసేందుకు భయం. వాళ్ళూ వీళ్ళూ చెప్పిన 'ఆ ఇంటి దెయ్యం' కథలు గుర్తువచ్చి మరీ హడలి పోతోంది. క్రమంగా ఆ వేళ రాత్రి గడచి కరగిపోతుం డగా వీధి తలుపు తట్టిన సవ్వడికి ఒక్క వుదుటున లేచి వెళ్ళింది మందార.

## బేతాళ గృహం

వరండాలో నిలుచున్న భర్తని చూసేసరికి ఆమెకి పోయిన ప్రాణం లేచివచ్చింది. హమ్మయ్య! అనుకున్న ఆమె తెల్లవారి తీరికగా ఇల్లు మార్చేద్దామంటూ నచ్చ చెప్పింది భర్తకు. ఒక్క రాత్రి తను లేకపోతే హైరానా పడ్డ భార్యను ప్రేమగా చూశాడు చిరునవ్వుతో మోహన్. "నేనేం చెప్పినా మీకు తమాషానే! కావా లంటే రాత్రికి చూడండి నిజంగానే దెయ్యం వస్తుంది!" అంది బుంగమూతితో బెదిరిస్తూ మందార. అసలే ఊరిబయలు. దానికితోడు గాలుల వర్షాకాలం. ఆ వేళ రాత్రి గాలికితోడు భోరున వర్షం కూడా మొద లయింది. మళ్ళీ వికృతమైన వూళలు గిలక శబ్దాలు ... చిత్రంగా గజ్జెల శబ్దం మాత్రం రాలే. మోహన్ పెరట్లో లైటు వేసి చూస్తే... వట్టి గిలక బరబరా తిరుగుతోంది గాలి తాకిడికి! కళ్ళు పెద్దవి చేసి చూస్తున్న మందారకి చూపించి చిరునవ్వుతో తలు పేశాడు. తర్వాత పాత గుడ్డలు తెమ్మని గోడలోని తూములన్నీ మూసేశాడు. మందార చెయ్యి పట్టుకుని వరండాలో కెళితే వాళ్ళని చూసి రెండెలుకలు తుర్రు మన్నాయి పెంకుల్లోకి. "మనల్ని చూసి అవి సిగ్గు పడుతున్నట్లుంది. మనమూ పోదాం" అంటూ మోహన్ బెడ్ రూంవైపు దారితీశాడు. మంత్రముగ్దలా కూడా వెళ్ళిందామె.

ప్రొద్దుట పేపర్ చూస్తున్న మోహన్ వంటింట్లో కాఫీ కలుపుతున్న భార్యని పిలిచి చూపాడు— మెళ్ళో గజ్జెలు శబ్దం చేస్తూ గంతులేస్తూ కోడివెంట పరుగెడు తున్న పక్కింటివారి కుక్కపిల్లని. అర్థమయిందన్నట్టుగా నవ్వేసి కాఫీ కప్పు అందించింది మందార ఆప్యాయంగా.

కె.రఘుకుమారి

వుడిగా వెళ్ళిపోయాడు.

మూడవుతుండగా గూండా లోపలికి వచ్చాడు. అప్పటికి మూడొందల ఓట్లు పోలయ్యాయి. బైట ఆడవాళ్ళెవరూ లేరు. అతను బాలెట్ పేపర్ల కట్ట అందుకున్నాడు. ఇంకో యిద్దరు కుర్రాళ్ళు చెరొక ముద్రా తీసుకుని టకటక వేసేస్తున్నారు. ఇతను మడిచి పెట్టెలో వేస్తున్నాడు. డ్యూటీలో వున్న నలుగురూ నిశ్శబ్దంగా చూస్తూ కూచున్నారు. నిస్సహాయత వల్ల విమల కళ్ళంట నీళ్ళు కారుతున్నాయి. మిగిలిన ముగ్గురూ బిక్క ముఖాలేసుకుని చూస్తూ కూచున్నారు. రెండొందల ఓట్లు పెట్టెలో వేసి ఆగారు. మిగిలిన ఓట్ల వెనక విమల సంతకం లేదు.

"సంతకాలు పెట్టు" బాలెట్ పేపర్ల కట్ట ఎసి రేశాడు.

"నేను చెయ్యను" కళ్ళు తుడుచుకుని పళ్ళ బిగువున సమాధానం యిచ్చింది.

"ఇదిగో అమ్మా- నాతో గొడవ పెట్టుకుంటే నీకు లేనిపోని చిక్కులొస్తాయి. నేనెంత మంచోణ్ణో అంత చెడ్డోణ్ణి. మంచిగా చెప్పినట్టు విని శుభ్రంగా యింటి కెళ్ళు- లేకపోతే" గూండా నవ్వాడు.

"మీరేమైనా చెయ్యండి. నే మాత్రం సంతకాలు చెయ్యను. నన్ను చంపినా సరే."

"అట్టాగా—"

"విమలగారూ" పక్క బూత్‌లోంచి విమల కొలీగ్ బైటికొచ్చాడు.

"మీరిలా రండి. అయ్యా మీరు కాస్తాగండి."

విమల బైటికొచ్చింది.

"విమలగారూ. మీకేమన్నా మతిపోయిందా? వాళ్ళ నెదిరించి నిలబడగలరా" అతను మందలించాడు.

"ఏంటండి? నా కళ్ళ ముందు అన్యాయం జరుగు తుంటే చూస్తూ ఊరుకోనా? వాళ్ళు చెప్పినట్టు చెయ్యనా? నా వల్ల కాదు. నా ప్రాణం పోయినా సరే" విమల ఆవేశం పెరిగిపోతోంది.

"మీకు నిజంగా మతిపోయింది. మీ ప్రాణాలిస్తే ఏం జరుగుతుంది? వీళ్ళు దొంగ ఓట్లు వేసుకోరా? ఈ బూత్‌లో మీ ప్రాణాల వల్ల న్యాయం జరిగిందనుకోండి. మిగిలిన చోట్లన్ని మీకు ఎన్ని ప్రాణాలున్నాయి ఇవ్వ డానికి? డిపార్ట్‌మెంట్‌లో మీ మాటలు విని తెలివిగల వాళ్ళనుకున్నాను. ఈ ఎలక్షన్లంతా బూటకం అని తెలియదూ? ఇదంతా అవినీతని తెలియదూ? దీన్ని మీరు నాలుగు వందల ఓట్లు పోలు చేయించకుండా ఆపి బాగు చేస్తారా? అందుకు ప్రాణం ఇస్తారా? చిన్నపిల్లలా మాట్లాడుతున్నారు. వెళ్ళి ఆ సంతకాలేవో చేయండి. ఇంకా నాలుగైదు గంటల్లో ఈ పీడ వొదుల్తుంది. రేపట్నించీ యిది గుర్తే వుండదు. సిల్లీగా ప్రవర్తించకండి. వెళ్ళండి."

విమల లోపలికి నడిచింది. ఆమెకు అర్థమైంది. కానీ రాజీపడడం కష్టంగా వుంది.

పెన్ను తీసుకుని సంతకాలు చేసింది. ఓట్లు పెట్టె లోకి వెళ్ళాయి. ఎన్ని ఓట్లు పోలయ్యాయో ఎకౌంటు రాసి కూచుంది. మిగిలిన ముగ్గురూ పెట్టెకు సీలేసి గుడ్డ సంచీలో పెట్టి కుట్టి అన్నీ కట్టలు కట్టి బస్తా సిద్ధం చేశారు. లారీ వచ్చింది. విమల కాబిన్‌లో ఎక్కింది. డ్రైవరు "అమ్మా మీరిటు నా వెనగ్గా కూచోండి" అన్నాడు.

"ఎందుకూ?"

"ఎందుకేమిటమ్మా. ఒచ్చేప్పుడు తెలవలా- ఈ ఆఫీసరు వట్టి ఛండాలుడు. రాత్రి క్లీనరు కుర్రాడితో మీ గురించి అసహ్యంగా మాట్లాడాడు."

"నా గురించా? నా గురించి అతనికేం తెలుసు?" విమలకేం అర్థం కాలేదు.

"తెలిసేదేంటమ్మా- మిమ్మల్ని వర్ణించి వర్ణించి నోటి తీట తీర్చుకున్నాడు. మా క్లీనరుకి తందామని పించింది గానీ ఆఫీసరు - ఏం చేస్తాడోనని ఆగాడు."

విమల పళ్ళు పట పటలాడించింది.

"వాడు- ఆ దరిద్రుడు. రానీ వాడ సంగతి చెబు తాను" విమల అరుపులకు డ్రైవరు బెదిరాడు.

"మీరిట్టా అంటారంటే నే చెప్పేవాడినే కాదు. మీరరిస్తే మీరే గోలవుతారు. మిమ్మల్ని యిటు కూచో మంది ఎందుకు? వాడు మీకు తగలకుండా మిమ్మల్ని మునిసిపల్ ఆఫీసుకు చేర్చడానికే కదా- రేపట్నించీ వాడెవరో మీరెవరో- ఈ ఒక్క రోజుకీ గోలెందుకు?"

విమల తల.పగిలిపోతోంది. లారీ ముందు బైక్ మీద తుపాకితో ఇన్‌స్పెక్టర్.

అతని దగ్గర తుపాకీ లాక్కుని ఈ ఆఫీసర్ని కాల్చిపారెయ్యగలిగితే బాగుండు. కాల్చి పారెయ్యడం తప్ప యింకొకటి చెయ్యకూడదు వెధవల్ని. ఈ ఎన్నికలూ, ఈ ప్రజా ప్రతినిధులూ, ఈ మగ వెధవలూ అన్నిటినీ అందరినీ కాల్చిపారెయ్యాల్సిందే. కానీ తానేం చెయ్యలేకపోయింది. ప్రేక్షకురాలయింది. తుపాకీ చూపించి జనాన్ని బెదిరించి ఓట్లూ అధికారం సంపాదించుకున్నారు ప్రజా ప్రతినిధులు. ఆడవాళ్ళను చూపుల్తోనే కాల్చి చంపగలిగే అధికారం పుట్టుకతోనే సంపాదించుకున్నారు మగవాళ్ళు

విమల బుర్ర అగ్నిపర్వతంలా వుంది.

ఏమిటి మార్గం? ఏది పరిష్కారం. ఈ అన్యా యాన్నీ, అవమానాన్నీ దేనితో ఎదుర్కోవడం?

వీళ్ళ అధికారానికి, అహంకారానికీ మూలం ఎక్కడ? ఆ మూలానికి వీళ్ళెలా దేని ఆధారంతో చేరుకున్నారు? జనం— తనలాంటి జనం ఎలా దేని ఆధారంతో ఆ అధికారం సంపాదించుకుంటారు?

విమల తల నిండా ప్రశ్నలు. ప్రశ్నలు.

